DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, ఫిబ్రవరి 8, 2026


# మంటల్లో స్కూల్ బస్సు దగ్ధం

- విద్యార్థులకు తృటిలో తప్పిన ముప్పు
- కాలం చెల్లిన బస్సులు, పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న వైనం



8 లో

చిట్యాల ఫిబ్రవరి 7 (డి డి 9 వార్త )చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన రైజింగ్ సన్ స్కూల్ బస్సు శనివారం రోజు జూకల్ గ్రామం వద్ద బస్సులో షార్ట్ సర్క్యూట్ జరిగి అంతర్గత మంటలు చెలరేగాయి. విద్యార్థులను వారి గ్రామాలకు తీసుకెళ్తున్న క్రమంలో జూకల్ సమీపం లోకి రాగానే బస్సు ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై విద్యార్థులను కిందకు దింపడంతో త్రుటిలో వారికి ప్రాణాపాయం తప్పింది.



# మధిర అంటే నాకు ప్రాణం

## మధిర అభివృద్ధే నా ధ్యేయం

ముని్సిపల్ ఎన్నికల సమీపిస్తున్న వేళ మధిర లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారంలో భాగంగారోడ్ షో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నాకు మధిర పట్టణాన్ని 50 సంవత్సరాలు పాటు గుర్తుపెట్టుకునే విధంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయి అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు, మధిర అభివృద్ధిని చూసి మధిరలో పుట్టటం నా అదృష్టం అనుకునే విధంగా అభివృద్ధి చేస్తానని అన్నారు,మధిరలో మంచి పరిపాలన అందించే కౌన్సిలర్లు ఎన్నుకుందామని పిలుపునిచ్చారు.

- మధిర, (డీడీ9 వార్త)

- మీ అందరి ఆశీస్సులతో నన్ను గెలిపించినందుకు మధిర కీర్తిని రాష్ట్రవ్యాప్తంగా ఇమడింపజేశాను
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ఎన్నికల ప్రచారంలో రోడ్ షో

11 లో

# స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే

- పేదల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయం
- 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం..
- ఆడపడుచులకు ఫ్రీ బస్సు సౌకర్యం
- విద్యారంగం బలోపేతం చేస్తున్నాం
- గత పాలకులు చేసిందేమీ లేదు
- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

10 లో



జనగామ ఫిబ్రవరి 7 (డిడి 9 వార్త) బ్యూరో : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపాలిటీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.



11 లో

# రైతులకు మొదలైన సాగర్ నీటి కష్టాలు

- రెండు రోజులు అవుతున్న క్రిందకు రాని నీరు
- ఎండిపోతున్న కంకి దశలో ఉన్న మొక్కజొన్న
- నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని ముదిరించేందుకు రైతులు

# రేపటి ప్రపంచం 'ఏఐ'దే"

- నిపుణుల సమక్షంలో ఘనంగా వర్క్‌షాప్
- విద్యార్థులు ఏఐ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి
- రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఏఐపై వర్క్‌షాప్

8 లో



# మూడుచింతలపల్లి లో కాంగ్రెస్ గెలుపు ఖాయం – వజ్రేష్ యాదవ్

**మేడ్చల్,ఫిబ్రవరి7,(డిడి9 వార్త):**

మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కి మెడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి & మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జ్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి , బోడుప్పల్ మాజీ మేయర్ టోటకూర అజయ్ యాదవ్ పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని వారు అన్నారు.అనంతారం గ్రామం ఒకటవ వార్డు ఎన్నికల ఇన్‌చార్జ్‌గా బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్వొగుల నర్సింహ రెడ్డి , బోడుప్పల్ సర్కిల్ మాజీ కార్పొరేటర్ శ్బొమ్మక్ కళ్యాణ్,బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్వశ్వం గుప్త ముందుండి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, అరవింద్, రాహుల్, నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నేతల పర్యటన









- **గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీల్లో విస్తృత ప్రచారం**

**గజ్వేల్,ఫిబ్రవరి7,(డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మరియు తూప్రాన్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకొని శనివారం విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ఈ ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అజారుద్దీన్,టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్బండి రమేష్,గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్తుంకుంట నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట ఆంక్షా రెడ్డి,అలాగే కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీలోని మొత్తం 16 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని, ముఖ్యమంత్రికి బహుమతిగా అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని, అదే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి బలమైన ఆధారమని నేతలు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గోపిశెట్టి దినేష్ కుమార్, గంట శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నరసింహ సాగర్‌లో దళితులకు తీరని అన్యాయం

- ఇందిరమ్మ ఇళ్ల లిస్టుల్లో పేర్లు తొలగించి సొంతవారికి రాసుకున్న కాంగ్రెస్ నాయకులు
- మీడియా సమక్షంలో చర్చకు రావాలని దళిత యువకుల సమావేశం



మంగపేట, ఫిబ్రవరి 07డీడీ 9వార్త

నరసింహ సాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన దళితుల పేర్లు లబ్ధిదారుల జాబితాల్లో వచ్చిన వెంటనే, వాటిని తొలగించి తమ సొంతవారికి రాసుకున్న ఘనత కాంగ్రెస్ నాయకులకే చెందుతుందని దళిత యువకులు ఆరోపించారు. ఇది దళిత సమాజంపై జరిగిన ఘోరమైన మోసమని వారు మండిపడ్డారు.

ఎన్నికల సమయంలో దళితులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని, తీరా ప్రభుత్వ పథకాల అమలులో మాత్రం వారి పేర్లు లేకుండా చేయడం కాంగ్రెస్ నాయకుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించిన దళిత యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరితే, వారిపై సానుభూతి చూపిస్తున్నట్లు నటిస్తూ, తిరిగి వారిని లోబరుచుకొని లక్ష్మణ్ బాబు ని విమర్శించడం నీచ రాజకీయమని ఆరోపించారు.

గత ఐదేళ్లుగా ములుగు నియోజక వర్గంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయేనని, ప్రస్తుతం కూడా అధికారంలో ఉన్నది వారేనని గుర్తుచేశారు. ఈ కాలంలో ఒక్కరోజైనా దళిత వాడలోకి వచ్చి వారి సమస్యలు పరిష్కరించారా? దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మంత్రిని కలిసి మాట్లాడారా? ప్రభుత్వ పథకాలు నిజంగా అర్హులైన నిరుపేదలకు అందాయా? అని ప్రశ్నించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల పేరుతో పొంది, దళితులను మాత్రం పక్కన పెట్టడం నగ్న సత్యమని, ఇది నిరుపేదలపై చేసిన తీరని అన్యాయమని దళిత యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.

మీరు చర్చకు రమ్మన్నా మేము సిద్ధమేనని, ఎప్పుడు ఎక్కడ పిలిచినా దళిత వాడలోనే, మీడియా సమక్షంలో చర్చ పెట్టాలని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. మీరు చేసిన అభివృద్ధి ఏమిటో, దళితులకు అందించిన పథకాలు ఎన్నో ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు.

లేకపోతే, కాంగ్రెస్ నాయకులు చేసిన అభివృద్ధి (లేదా చేయని అభివృద్ధి)ని ప్రతిరోజూ వీడియోల రూపంలో ప్రజల ముందుకు తీసుకువస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ఎంతమంది నిరుపేదలకు వచ్చాయో చర్చించేందుకు ఇప్పటివరకు ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ముందుకు రాలేదని తెలిపారు.

ఈరోజు "మా వాడు" అని చెప్పుకునే దోసిల్ల సంతోష్ ఇంటి పరిస్థితి కూడా దారుణంగా ఉందని, నిజాయితీ గల నాయకులైతే ముందు అతని ఇంటి పరిస్థితిని చక్కదిద్ది, ఆ తర్వాతే ఇతరులను విమర్శించాలని సూచించారు.

లక్ష్మణ్ బాబు ని విమర్శిస్తే, గత రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఎంతవరకు అర్హులకు అందాయో ఆధారాలతో సహా బయటపెడతామని దళిత యువకులు స్పష్టం చేశారు.

దళితులపై మోసాన్ని ఇక సహించేది లేదని,

మీడియా సమక్షంలో చర్చకు రావాలని వారు తేల్చి చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యూత్ బోడ నరేష్, శెట్టిపల్లి శ్రీకాంత్ మెరుగు గణేష్ తడకల బ్రహ్మయ్య తడకల బ్రహ్మజీ పడకల బెనర్జీ బేత కిషోర్ మెరుగు సాయి మెరుగు వంశీ బోడ ప్రశాంత్ దోల ప్రవీణ్ జెట్టి సర్వేశ్ చెట్టు పెల్లి చెట్టుపల్లి రామ్ కూకట్ల నరేష్ బేత సాంబయ్య గొలుసుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్,9వ డివిజన్ అభ్యర్థి కోలుగురి సాయి (చింటు)గెలుపు దిశగ ర్యాలీ

- ముఖ్య మద్దతు దారులుగ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.
- ముఖ్య నాయకులు మిర్యాల రాజిరెడ్డి, గోపు ఐలయ్య యాదవ్.

డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 8:



రామగుండం బి ఆర్ ఎస్,9వ డివిజన్ అభ్యర్థి కోలుగురి సాయి (చింటు) డివిజన్ ప్రజలతో భారీ ర్యాలీ చేపట్టారు మద్దతుగా బి ఆర్ ఎస్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీ బి జి కే ఎస్, ప్రెసిడెంట్ మిర్యాల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు గోపు ఐలయ్య యాదవ్ ర్యాలీలో పాల్గొన్నారు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోలుగురి సాయి (చింటు)ని ఉద్దేశించి మాట్లాడుతూ యువత కి అవకాశం ఇవ్వాలని తనతో మేము ఉన్నామని కే టీ ఆర్, తన వెన్నంటే ఉన్నారని కే సి ఆర్, చేసిన అభివృద్ధిని చూసి 9వ డివిజన్ అభ్యర్థిగ కోలుగురి సాయి (చింటు )ని గెలిపించాలని కోరారు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ మేము అధికారంలో ఉన్నప్పుడు గవర్నమెంట్ మెడికల్ కాలేజీ రోడ్డు విస్తరణ వంద పడకల ఆసుపత్రి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు క్రీడా ప్రాంగణాలు ఆర్ ఓ, వాటర్ ప్లాంట్లు వికలాంగులకి బండ్లు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అలాగే కోలుగురి సాయి (చింటు )నా కొడుకు ఎంతో తను నాకు అలాగే అని కొనియాడారు కాంగ్రెస్ చేసే బెదిరింపులకి లొంగకుండా బి ఆర్ ఎస్, అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల బుషేంద్రం, మైస రమేష్,పోయిల మల్లిక్,పోయిల రవి,యాసర్ల తిమోతి,మున్వర్,నల్లాల చంద్రకళ, విజయలక్ష్మి, కుమ్మరి రక్షన్, అరికిల్ల కళ్యాణ్, మాతంగి హరీష్. అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు బాల్య వివాహ నిషేధిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- -చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,
- డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్

డిడి 9 వార్త, ములుగు బ్యూరో



జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో"చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్"ప్రచారంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రం ప్రేమ్ నగర్ లోని వివేక వర్ధిని ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు.బాల్య వివాహ నిషేధిత చట్టం గురించి, పోక్సో చట్టం గురించి,విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. అలాగే బాల్య వివాహం చేస్తే నేరమని,ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన సమాచారం ఇవ్వాలని అదేవిధంగా ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరి,ఉపాధ్యాయులు సురేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మేడారం జాతరలో నిరంతర విద్యుత్ సరఫరా

- లైన్ ఇన్స్పెక్టర్ రామ్ చందర్‌కు 'బెస్ట్ పెర్ఫార్మెన్స్' అవార్డు

గోవిందరావుపేట,ఫిబ్రవరి 7( డి డి 9 వార్త)

శనివారం, హనుమకొండలోని కలోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో 2026 మేడారం జాతర సందర్భంగా నాణ్యమైన, ఎలాంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించినందుకు విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ రామ్ చందర్ కి 'బెస్ట్ పెర్ఫార్మెన్స్' అవార్డు ప్రదానం చేశారు.

భారీ జనసందోహం, అత్యవసర పరిస్థితుల మధ్య కూడా నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించడం ద్వారా జాతర విజయవంతానికి ముఖ్య పాత్ర పోషించినందుకు ఈ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో సి.ఎం.డి వరుణ్ రెడ్డి స్వయంగా అవార్డును అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా రామ్ చందర్ సేవలను అధికారులు ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా భావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. పస్రా ప్రాంతానికి చెందిన రామ్ చందర్ కు ఈ గౌరవం దక్కడంతో స్థానికులకు గర్వకారణంగా నిలిచింది.



# అశ్వారావుపేటలో ఐక్యంగా మున్సిపల్ ప్రచారం

- *అశ్వారావుపేట సమరం: దూసుకుపోతున్న కారు-సైకిల్ కూటమి...

అశ్వారావుపేట: ఫిబ్రవరి 07(డిడి 9 వార్త)

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల వేళ పట్టణంలో రాజకీయం వేడెక్కింది. బీఆర్ఎస్ మరియు టిడిపి మద్దతుతో అశ్వారావుపేట మున్సిపాలిటీ బరిలో నిలిచిన 22 మంది వార్డు కౌన్సిలర్ సభ్యులు గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు మరియు అభిమానులతో కలిసి అశ్వారావుపేట లోని ప్రధాన రహదారి నందు షాప్ టూ షాప్ ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ,నాగేశ్వర రావు గారు ,మాజీ ఎంపీపీలు జల్లిపల్లి,శ్రీరామ మూర్తి, బరగడ.కృష్ణా,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక.ప్రసాద్, పట్టణ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, మండల నాయకులు జూపల్లి.రమణరావు,పద్మజ,కాసాని. చంద్రమోహన్,నాని, కాట్రం.స్వామి దొర, వగ్గెల.పూజా, మోహన్ రెడ్డి.అంకత.మల్లికార్జున రావు, నార్లపాటి శ్రీనివాసరావు,చైర్మన్ అభ్యర్థి. కాసాని. నాగ శేష పద్మ, నారం.రాజా శేఖర్, మోటూరి.మోహన్, జీవన రావు, సోయం.వీరభద్రం,అఖిల్, చందా. కుమారస్వామి, శెట్టిపల్లి.రఘురామ్, సోమని. రాజారమేష్,రెండు పార్టీల కార్యకర్తలు ఉమ్మడిగా ఇంటింటికీ తిరుగుతూ,అభివృద్ధి కోసం తమ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోంది. ముఖ్య నాయకులు వార్డుల్లో పర్యటిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.



# వల్మిడిలో వానర విలయం

- **కోతులతో బెంబేలెత్తుతున్న గ్రామస్తులు**

**జనగామ ఫిబ్రవరి 7 (డిడి 9 వార్త)**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో కోతుల బెడద రోజురోజుకూ మితిమీరిపోతోంది. గ్రామంలో కోతుల గుంపులు ప్రజలపై దాడులు చేస్తుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

వందలాది కోతులు వీధుల్లో స్వైరవిహారం చేస్తూ ఇళ్లలోకి చొరబడుతున్నాయి.ఆహార పదార్థాల కోసం పిల్లలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి.ఇప్పటికే పలువురు గ్రామస్తులు కోతుల దాడిలో గాయపడి ఆసుపత్రుల పాలయ్యారు.దుకాణాల్లో వస్తువులను చిందరవందర చేయడమే కాక, చేతికందిన పంటలను నాశనం చేస్తున్నాయి.కోతుల భయంతో పగటిపూట కూడా తలుపులు మూసుకుని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.అధికారులు వెంటనే స్పందించి కోతులను పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలించాలని స్థానికులు వేడుకుంటున్నారు. పంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి తమను ఈ ముప్పు నుండి కాపాడాలని వల్మిడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# 29వ వార్డు గడప గడప ప్రచారం ఇండిపెండెంట్ అభ్యర్థి

**జనగామ ఫిబ్రవరి7(డిడి9) వార్త**

జనగామ*కళ్యాణం మౌనిక చంద్రశేఖర్గెలుపు కొరకై వార్డులో గడప గడపకు తిరిగి ఓటరు మహాశయులను వారి అమూల్యమైన ఓటును *బ్యాటు □ గుర్తుకు వేసి కళ్యాణం మౌనిక చంద్రశేఖర్గారబారి మెజారిటీ తో గెలిపించాలని కోరుచున్నాము.. వార్డులో ఉన్న ప్రతి సమస్యని పరిష్కరిస్తాం

కోతుల సమస్య నుంచి వార్డు ప్రజలకు విముక్తి తొలగిస్తాను వీధి కుక్కల ఇబ్బందుల కూడా తొలగిస్తాను... అలాగే వార్ లో ఉన్న కమిటీ హాల్ లో బాత్రూమ్స్ కట్టిస్తాం.... అలాగే పింఛన్ తీసుకుంటున్న పింఛన్దారులకు అందుబాటులో ఉండనీకి మినీ బ్యాంకు కూడా పెట్టిస్తాను అలాగే డ్రైనేజీ ఇంకితర సమస్యలన్నిటికీ మీ ముందుండి మీతో నడిచి ప్రతి సమస్యకు తీరుస్తానని హామీ ఇస్తున్నాను.. 29 వార్డులో బ్యాటు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో .నిగెలిపించగలరని నా వార్డులో ఉన్న ప్రతి ఓటరు అక్కలను అన్నదమ్ములను కోరుకుంటున్నాను

# మున్సిపల్ ఎన్నికల సమర శంఖం

- **రజక అభ్యర్థుల గెలుపే మన లక్ష్యం : TRRS గోపి రజక**

**జనగామ ఫిబ్రవరి 7(డిడి 9 వార్త)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రజక అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కులస్తులకు పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీల్లో వివిధ పార్టీల తరపున మరియు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్న రజక సామాజిక వర్గ అభ్యర్థులకు కుల బాంధవులు అండగా నిలవాలని ఆయన



కోరారు. రజకుల ఐక్యతను చాటేలా మన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మన అమూల్యమైన ఓటుతో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మద్దతు కూడా కూడగట్టి మన వారిని కౌన్సిలర్లుగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీసీల రాజ్యాధికారం రావాలనే ధ్యేయంతోనే ఈ ఎన్నికల్లో శక్తివంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న మాట్లాడుతూ.. రజక కులస్తులు అందరూ కలిసికట్టుగా అభ్యర్థులకు సహకరించాలని, ప్రచారంలో చురుగ్గా పాల్గొంటూ ఇతర సామాజిక వర్గాలను కూడా మోటివేషన్ చేయాలని కోరారు. రజక అభ్యర్థుల గెలుపు మన జాతి గౌరవాన్ని పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ మామిడాల ప్రభాకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న,కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మీ , మహిళా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు దివ్య,జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి యాకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పొలాస సాయి కుమార్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పెలిమెల్లి వెంకటయ్య,జిల్లా ముఖ్య సలహాదారులు మెంతన కిష్టయ్య,మడెల్పాటి రమేష్ ,జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నె ఉపేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య,కొడకండ్ల మండల అధ్యక్షులు రాపోలు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల భారం మోయలేక సతమతం అవుతున్న నూతన పాలకులు

**జనగామ ఫిబ్రవరి 7 (డిడి 9 వార్త)**

కుసుంబాయి తండా గ్రామ సమస్యల పై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలంటూ డిమాండ్

జనగామ జిల్లా, రఘునాథపల్లి మండల కేంద్రంలోని కుసుంబాయి తండా గ్రామం పేరుకే గ్రామపంచాయతీగా మిగిలిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు గ్రామానికి సొంత గ్రామపంచాయతీ భవనం లేకపోవడంతో ప్రజాపాలన తాత్కాలిక ఏర్పాట్లతోనే కొనసాగుతోంది. అలాగే స్మశాన వాటిక నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోవడంతో అంత్యక్రియల నిర్వహణలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పల్లె ప్రగతివనం పూర్తిగా కనుమరుగైపోవడంతో ప్రభుత్వ నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యువతకు ఉపయోగపడాల్సిన క్రీడా ప్రాంగణం కూడా నిర్లక్ష్యానికి గురై దయనీయ స్థితిలో ఉంది. అదేవిధంగా జాల్ తండా నుంచి కుసుంబాయి తండా



మీదుగా రామన్నగూడెం వెళ్లేందుకు సరైన రహదారి సదుపాయం లేకపోవడం గ్రామస్తుల జీవితాలను కష్టతరం చేస్తోంది. విద్యార్థులు, రైతులు, అత్యవసర వైద్య అవసరాల కోసం వెళ్లే ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని, వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. ఇదే గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నర్సరీ సాగు పూర్తిగా నిలిచిపోయింది. నీటి సదుపాయం, మోటార్, పైప్‌లైన్ వంటి మౌలిక వసతులు లేక నర్సరీ నిర్వీర్యంగా మారింది. ఈ పరిస్థితుల్లో ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన నూతన సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గం ఏర్పడి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు చెక్ పవర్ విడుదల కాకపోవడం గమనార్హం. అయినప్పటికీ ప్రజలకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో సర్పంచ్ స్వయంగా సొంత నిధులు వెచ్చిస్తూ గ్రామాభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు. గ్రామంలో వీధిలైట్ల మరమ్మతులు, మోటార్ రిపేర్లు, మోరి క్లీనింగ్ కార్యక్రమాలు, రోడ్ల ఇరువైపులా శుభ్రత చర్యలు చేపట్టి కనీస వసతులు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే నర్సరీ సాగును పునఃప్రారంభించేందుకు అవసరమైన నీటి సదుపాయం, మోటార్, పైప్‌లైన్ ఏర్పాట్ల దిశగా చర్యలు తీసుకుంటున్నారు. కనీస వసతులు, సరైన నిధులు లేకున్నా ప్రజలకు ఏదో ఒక విధంగా మేలు చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు కొనసాగిస్తున్న సర్పంచ్ చర్యలకు గ్రామస్తుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కుసుంబాయి తండా గ్రామాన్ని తక్షణమే సందర్శించి వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. గ్రామపంచాయతీ భవనం, మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణమే నిధులు మంజూరు చేసి ఈ గ్రామాన్ని ప్రత్యేక దృష్టిలో పెట్టుకోవాలని సంబంధిత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఇన్చార్జి కార్యదర్శితో గ్రామ పాలన కొనసాగుతున్నందున అభివృద్ధి పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే రెగ్యులర్ గ్రామపంచాయతీ కార్యదర్శిని నియమించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

# రామప్ప దేవాలయమును సందర్శించిన విదేశీయులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో**

రామప్ప దేవాలయం ను సందర్శించిన 13 దేశాలకు చెందిన విదేశియులు

మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శనివారం హైదరాబాదులోని ఎం సి హెచ్ ఆర్ డి లో ప్రొఫెసర్, కోర్స్ డైరెక్టర్ డాక్టర్ రావులపాటి మాధవి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 13 దేశాలకు చెందిన అధికారులు రామప్ప దేవాలయంను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎం సి హెచ్ ఆర్ డి, విసిట్ కోఆర్డినేటర్ నంద కిషోర్, రవి, గౌతమ్, సి ఐ సురేష్, ఎస్సై చల్ల రాజు, టూరిస్ట్ పోలీస్ శ్రీకాంత్, టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.



# పస్రాలో ఇష్టారాజ్యంగా కెమికల్స్‌తో ప్రజల ప్రాణాలతో వాటర్ వ్యాపారం!

- **ఇసుక లారీలతో ట్రాఫిక్ రాకాసి – గల్లీల్లోకి దారి లేక ప్రజల ఆవేదన పట్టించుకోని అధికారులు...**
- **హాట్ టాపిక్‌గా మారిన అక్రమ వాటర్ ప్లాంట్ల వ్యాపారం**



**గోవిందరావుపేట, ఫిబ్రవరి 7 (డిడి 9 వార్త)**

పస్రా గ్రామంలో 163,జాతీయ రహదారి వెంట మినరల్ వాటర్ ప్లాంట్లు ఇష్టారాజ్యంగా కెమికల్స్‌తో ప్రజల ప్రాణాలపై వాటర్ వ్యాపారం ప్రజల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. ఒక ప్లాంట్ సక్సెస్ కాగానే అదే యజమానులు బ్రాంచీల పేరుతో మరిన్ని ప్లాంట్లు ప్రారంభిస్తూ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గ్రామ పరిధిలోనే జాతీయ రహదారి పక్కపక్కనే 9కి పైగా వాటర్ ప్లాంట్లు నడుస్తుండగా, వీటికి సంబంధిత శాఖల అనుమతులు, లైసెన్సులు, నీటి నాణ్యత సర్టిఫికెట్లు ఉన్నాయా అనే ప్రశ్నలకు స్పష్టత లేకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది.

**కెమికల్స్ వాడకంపై అనుమానాలు**

నీటి శుద్ధి పేరుతో ఇష్టారాజ్యంగా కెమికల్స్ వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీ సమస్యలు, జీర్ణ సంబంధిత వ్యాధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తలెత్తే ముప్పు ఉందని సూచిస్తున్నారు.

**లారీల రాకపోకలతో ప్రజలకు నరకయాతన**

163 జాతీయ రహదారిపైఇసుక లారీలతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇప్పుడు వాటర్ ప్లాంట్ల ముందు వందలాది లారీల పార్కింగ్ మరో తలనొప్పిగా మారింది. ప్లాంట్ల ముందు రోడ్లు పూర్తిగా బ్లాక్ అవుతుండటంతో లోపలి గల్లీలకు వెళ్లే దారి లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, అత్యవసర సేవలు సైతం ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

**అధికారులు ఎక్కడ?**

ఎటువంటి పర్మిషన్ లేకుండానే ప్లాంట్లు నడుస్తున్నాయి. అధికారులు తనిఖీలు చేయడం లేదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేది ఎవరు?" అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖల నిర్లక్ష్యం వల్లే అక్రమాలు పెరిగిపోతున్నాయని ఆరోపిస్తున్నారు.

**కఠిన చర్యలకు డిమాండ్**

జిల్లా అధికారులు, ఫుడ్ సేఫ్టీ విభాగం, కాలుష్య నియంత్రణ మండలి, పంచాయతీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి ——

అనుమతులు లేని ప్లాంట్లను సీజ్ చేయాలని

నీటి నాణ్యత పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని

గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ఆరోగ్యంపై జరుగుతున్న ఈ నిర్లక్ష్యానికి ఎప్పుడు ముగింపు?

పస్రాలో అక్రమ వాటర్ ప్లాంట్ల వ్యవహారం ఇప్పుడు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి చేరిన హాట్ టాపిక్‌గా మారింది.

# బాల్య వివాహ నిర్మూలన అందరి బాధ్యత

- **ప్రచార రథాన్ని కొనసాగించిన అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ....**




**అశ్వరావుపేట: ఫిబ్రవరి07 (డిడి9వార్త)**

అశ్వరావుపేట పట్టణములో ఈరోజు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ అశ్వరావుపేట నందు బాల్యవివాహల మీద అవగాహన కోసం ప్రచార రథాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు, బాల్య వివాహాల మీద అందరికీ అవగాహన ఉండాలని, చట్టాలు చాలా కఠిన తరంగా ఉన్నాయని విషయాల గురించి తెలిపారు. ఇలా బాల్యవివాహాలు ప్రోత్సహించిన వారికి సహకరించిన వారికి దానిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ శిక్ష అనేది అమలవుతుందని ఒకే రకమైన చట్టం ఉంటుందని దీనికి లక్ష రూపాయల వరకు జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. అవగాహన కల్పించడం కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ మరియు ఎయిడ్ సంస్థ సహకారంతో ఈ ప్రచార రథాన్ని కొనసాగించటం మాకు మా నియోజకవర్గ ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన హార్మోన్స్ డెవలప్ కాకపోవడం వలన పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పుడతారని, వారికి రక్తహీనత లోపాలు వస్తాయని మరియు శరీర సంబంధమైన వ్యాధులు త్వరగా సంక్రమించే అవకాశం ఉంది కనుక ఆడపిల్లలకి త్వరగా పెళ్లిళ్లు చేయొద్దనిఈఈ తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఆడపిల్లకి 21 సంవత్సరాలలోపు మగ వ్యక్తికి పెళ్లిళ్లు చేయడం నేరమని చట్టపరిధిలోకి వస్తారని అలాగే ఆడపిల్లలకి భవిష్యత్తు పరంగా అభివృద్ధి చెందడం ఉండదని చదువులకు దూరం అవుతారని ఈరోజు వాళ్ళనే రేపటి పౌరులు కనుక దేశాన్ని ముందుకు నడిపించే బాధ్యత వాళ్ల మీద ఉన్నది కనుక చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేసి వాళ్ళ జీవితం అనర్ధాలకు గురి చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజేష్, కమ్యూనిటీ సోషల్ మొబలైజర్స్ మోహన్, మ□*

బాల్య వివాహ నిర్మూలన అందరి బాధ్యత

ప్రచార రథాన్ని కొనసాగించిన అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జా ఆదినారాయణ

యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ అశ్వరావుపేట నందు బాల్యవివాహాల మీద అవగాహన కోసం ప్రచార రథాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ ప్రారంభించారు, బాల్యవివాహాల మీద అందరికీ అవగాహన ఉండాలని, చట్టాలు చాలా కఠిన తరంగా ఉన్నాయని విషయాల గురించి తెలిపారు. ఇలా బాల్యవివాహాలు ప్రోత్సహించిన వారికి సహకరించిన వారికి దానిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ శిక్ష అనేది అమలవుతుందని ఒకే రకమైన చట్టం ఉంటుందని దీనికి లక్ష రూపాయల వరకు జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. అవగాహన కల్పించడం కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ మరియు ఎయిడ్ సంస్థ సహకారంతో ఈ ప్రచార రథాన్ని కొనసాగించటం మాకు మా నియోజకవర్గ ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన హార్మోన్స్ డెవలప్ కాకపోవడం వలన పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పుడతారని, వారికి రక్తహీనత లోపాలు వస్తాయని మరియు శరీర సంబంధమైన వ్యాధులు త్వరగా సంక్రమించే అవకాశం ఉంది కనుక ఆడపిల్లలకి త్వరగా పెళ్లిళ్లు చేయొద్దనిఈఈ తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఆడపిల్లకి 21 సంవత్సరాలలోపు మగ వ్యక్తికి పెళ్లిళ్లు చేయడం నేరమని చట్టపరిధిలోకి వస్తారని అలాగే ఆడపిల్లలకి భవిష్యత్తు పరంగా అభివృద్ధి చెందడం ఉండదని చదువులకు దూరం అవుతారని ఈరోజు వాళ్ళనే రేపటి పౌరులు కనుక దేశాన్ని ముందుకు నడిపించే బాధ్యత వాళ్ల మీద ఉన్నది కనుక చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేసి వాళ్ళ జీవితం అనర్ధాలకు గురి చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజేష్, కమ్యూనిటీ సోషల్ మొబలైజర్స్ మోహన్ తదితరులు



# సీఎం కప్ ములుగు మండల స్థాయి పోటీలు ప్రారంభం

- **పోటీలను ప్రారంభించిన మండల విద్యాధికారి వజ్జ తిరుపతి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో**

యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీయడం, శారీరక దృఢత్వం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను ములుగు మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి గారు ప్రారంభించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నేటి (శనివారం ) జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువతి,యువకులను నియోజకవర్గ స్థాయి క్రీడల పోటీలకు ఎంపిక చేసినట్టు తెలియచేసినారు. ఈ పోటీలలో మండలానికి చెందిన యువతి, యువకులు పాల్గొన్నరని తెలిపారు. అథ్లెటిక్స్, ఆటల ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు తదుపరి స్థాయిలో పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ములుగు మండలం పేరును నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పథకంతో రైతులకు భరోసా..

- **ఎంపీడీవో రాజు**
- **రామాంజపురంలో మామిడి మొక్కల పరిశీలన**
- **ఆదర్శ రైతు బైరెడ్డి భగవాన్ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో**

మొక్కలు పెంచుకునే రైతులకు మూడు సంవత్సరాల పాటు సంరక్షించుకునేందుకు కావలసిన భరోసాను ఉపాధి హామీ పథకం అందిస్తుందని ఎంపీడీవో మాలోత్ రాజు అన్నారు. మండలంలోని రామానుజాపూర్ గ్రామంలో రైతు బైరెడ్డి భగవాన్ రెడ్డి హార్టికల్చర్ ద్వారా తీసుకున్న మొక్కలను పెంచుతుండగా శనివారం ఎంపీడీవో రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సొంత పొలాల్లో మామిడి, జామ, నిమ్మ, సపోట వంటి పండ్ల తోటలను నాటుకోవడానికి వాటిని 23 ఏళ్ల పాటు సంరక్షించుకోవడానికి ఉపాధి హామీ పథకం ద్వారా వేతనం అందిస్తుందన్నారు. ఆసక్తిగల రైతులు మొక్కలను ఉపాధిహామీ పథకం నుండి ఎస్టిమేషన్ వేసుకొని సాంక్షన్ చేసుకొని పెంచుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అందుతున్న పథకాలను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మామిడి మొక్కలు పెంచుతున్న రైతును అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజు, ఏపీఓ రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# జనగామ అమ్మ క్యాంటీన్

**జనగామ ఫిబ్రవరి7(డిడి9) వార్త**

ఈరోజు గోపాల్ దాస్ ఫాతిమా సురేష్ గారు మానవతా దృక్పథంతో జనగామ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు

ఈ సందర్భంగా జనగామ అమ్మ మ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ ఈరోజు మహా అన్న సమర్పణ చేసిన గోపాల్ దాస్ ఫాతిమా సురేష్ అమ్మ ఫౌండేషన్ టీం ధన్యవాదాలు తెలియజేశారు ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆగిన తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లి రోజు సందర్భంగా సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు

# ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు కృషి: డిఎంహెచ్వో

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7:**

ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. శనివారం మహబూబాబాద్ మండలం మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం బెతోల్ ను సందర్శించారు.ఈ సందర్శనలో ఆరోగ్య కేంద్రంలో లభ్యమవుతున్న సదుపాయాలు, అవసరమైన ఔషధాల నిల్వ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు స్థితిని పరిశీలించారు. ముఖ్యంగా, తల్లీశిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, మధుమేహం, రక్తపోటు వంటి అసక్రమణ వ్యాధుల తనిఖీ, అలాగే నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

డీఎంహెచ్ఓ వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తో సమావేశమై స్థానిక ఆరోగ్య అవసరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యపథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయో లేదో సమీక్షించారు. ఆరోగ్య సిబ్బంది కృషిని అభినందిస్తూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు.

రికార్డుల నిర్వహణ సక్రమం గా చేయాలని, సాధారణ ప్రసవాలు పెంచాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని, సిజేరియన్ ఆపరేషన్ల వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలను కోరారు. వ్యాధి నిరోధక టీకాలు 100 శాతం పూర్తయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మాతృ మరణాలు,శిశు మరణాలు జరగకుండా చూసుకోవాలని, రక్త హీనత వున్న గర్భిణీ లను గుర్తించి ఐరన్ మాత్రలను వాడించాలని, అసంక్రమిత వ్యాధుల నివారణ లో భాగం గా 30 సంవత్సరాలు పై బడిన వారందరిని రక్తపోటు, డయబెటిస్ వ్యాదుల పైన స్క్రీనింగ్ చేసి గుర్తించిన వారికి చికిత్స అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అర్జున్, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.







## ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్,సిపిఐ(ఎం)

# బలపరిచిన అభ్యర్థులనే గెలిలించండి

**అశ్వరావుపేట: ఫిబ్రవరి07(డిడి 9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 3వ వార్డు సిపిఐ(ఎం) పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చిన్నంశెట్టి శ్రీను గారి గెలుపు కోసం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు వార్డు పరిధిలో ఇంటింటి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేసే నాయకత్వం అవసరమని ప్రజలకు వివరించారు మాటల రాజకీయాలు కాకుండా పనితో నమ్మకం సంపాదించిన నాయకులే ప్రజలకు కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు మురుగు కాలువలపరిశుభ్రత తాగునీరు అంతర్గత రహదారులు పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలు వార్డు ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు చిన్నంశెట్టి శ్రీను ముందు వరసలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉందని ఎమ్మెల్యే తెలిపారు ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల పక్షాన నిలబడే చిన్నంశెట్టి శ్రీను గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని 3వ వార్డు ఓటర్లకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి .వీరభద్రరావు, చీమకుర్తి వెంకటేశ్వరావు, మండలం నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు యువత వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి సునీతా రాణికి ఘన మద్దతు – అడ్వకేట్‌ల ర్యాలీ ఘన విజయం

**జనగామ ఫిబ్రవరి7( డిడి9) వార్త**

జనగామవార్డు నెం. 28 నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీతా రాణి, అడ్వకేట్ గారి అభ్యర్థిత్వానికి మద్దతుగా అడ్వకేట్ మిత్రులు ఏకమై నిర్వహించిన ర్యాలీ ఘన విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా అడ్వకేట్‌లు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని, ప్రజల మధ్యకు వెళ్లి సునీతా రాణి గారి ఆశయాలు, ప్రజా సేవ లక్ష్యాలను వివరించి, ఆమెకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ర్యాలీ జరిగిన మార్గమంతా ప్రజలు విశేష ఉత్సాహంతో స్పందించి, హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ప్రజల నుంచి లభించిన అపూర్వమైన ఆదరణ, ప్రేమాభిమానాలు ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి. ప్రజలు చూపిన విశ్వాసం తనపై ఉన్న బాధ్యతను మరింత పెంచిందని, వారి నమ్మకానికి న్యాయం చేస్తూ పారదర్శక పాలన, న్యాయపాలన మరియు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతానని సునీతా రాణి గారు ఈ సందర్భంగా తెలిపారు.




ఈ ర్యాలీ వార్డు ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, స్వతంత్ర అభ్యర్థిత్వానికి పెరుగుతున్న మద్దతుకు నిదర్శనంగా నిలిచిందని పాల్గొన్నవారు పేర్కొన్నారు.

# యెర్ర రజిని గెలుపు ఖాయం.. మెజార్టీ పైన దృష్టి

- **పుర ప్రజల్లో దశాబ్దాలుగా ప్రజా సేవలో నిమగ్నమైన దంపతులు**

**జనగామ:**

జనగామ మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యెర్ర రజిని వరప్రసాద్ రావ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.వారు ఇంటింటికి తిరుగుతూ ఓట ర్లను కలిసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తనకి పదవి లేకపోయినా, ప్రజా సేవలో గత 20 ఏళ్లుగా నిమగ్నమై పని చేస్తున్నామని, పేదల కోసం తన సొంత ఖర్చులతోనే ఆర్థిక సహకారం అందిస్తున్నామని, 8వ వార్డు ప్రజలకు తెలియజేస్తున్నారు. ఎన్ జి ఓ ద్వారా పేద విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు వేలాది మంది నిరుపేదలకి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. తాను 8వ వార్డు కౌన్సిలర్ గెలిస్తే వార్డు అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తామని ఓటర్లకి తెలి యజేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉందని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలని సంపూర్ణంగా వార్డుకు తీసుకొస్తామని తెలియజేస్తున్నారు.మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో వార్డుని అన్ని విధాల అభివృద్ధి చేసి మోడ్రన్గా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రతి సమస్యను తాను దగ్గరుండి పరిష్కరిస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. డబ్బు మీద వ్యామోహం తమకు లేదని, వార్డు ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తామని అన్నారు. వారు వినూత్నంగా తాము చేసిన సేవలను వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. 8వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యెర్ర రజినికి ఓటు వేయటానికి ఉత్సాహంగా ఉన్నారు. ఓటేసి యెర్ర రజిని అత్యధిక మెజార్టీతో గెలి పించుకోవడానికి ఓటర్లు సుముఖంగా ఉన్నారు. ఈ క్రమంలో గత మూడు రోజులుగా విస్తృతంగా యెర్ర రజిని 8వ వార్డులో పర్యటిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గెలుపు ఖాయంగా వార్డు ప్రజలు ప్రజలు చెప్పుకుంటున్నారు. ఆమె గెలిస్తే వార్డుకు మంచి అవకాశాలు ఉంటాయని, ప్రజల్లో చర్చ జరుగుతుంది. గెలుపే ధ్యేయంగా ఆమె ప్రజల్లో దూసుకుపోతూ, మెజార్టీ కోసం ప్రయత్నిస్తున్నారు.



# నూతన యూరియా పంపిణీ యాప్ పై అవగాహన

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం),ఫిబ్రవరి 7:**

బయ్యారం మండలంలోని అత్యంత దూర ప్రాంత గ్రామమైన మొట్ల తిమ్మాపురం గ్రామ రైతులకు నూతన యూరియా పంపిణీ యాప్ పై ఏ ఓ కే రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసే విధానం, అవసరమైన వివరాల నమోదు, ఎదురయ్యే సమస్యల పరిష్కార మార్గాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.మొట్ల తిమ్మాపురం సర్పంచ్ బిజ్జా సాంబారావుకి యూరియా యాప్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శనతో శిక్షణనిచ్చారు.

యాప్ వినియోగంపై అవగాహన లేని రైతులకు సహాయం చేయాలని ఏ ఓ కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొట్ల తిమ్మాపురం గ్రామం నుండే రైతులకు కంబాలపల్లి యూరియా పంపిణీ కేంద్రంకు సంబంధించిన యాప్ ద్వారా యూరియా సంచుల బుకింగ్‌ను ప్రత్యక్షంగా చూపించడం జరిగిందన్నారు.

బయ్యారం మండలం రైతులకు తెలియజేయినది ఏమనగా ఈ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకొనుటకు శుక్రవారం నుంచి బయ్యారం,గార్ల,మహబూబాబాద్ మండలాలను కలిపి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేశామన్నారు.కావునా రైతు



సోదరులు ఈ మూడు మండలాల్లో ఉన్న ఎరువుల షాపుల్లో ఈ మూడు మండలాల రైతులు మాత్రమే యూరియా కొనుగోలు చేయడానికి వీలవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖిల్ పాల్గొని రైతులకు పూర్తి సహకారం అందించారు.

# మీ సేవ సెంటర్లలో అదనపు రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం),ఫిబ్రవరి 7:**

బయ్యారం మండలంలో మీసేవ కేంద్రాల్లో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బయ్యారం మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మీసేవ సెంటర్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మీ సేవ కేంద్రంలో ధరల పట్టిక ప్రకారం రుసుము తీసుకోవాలని,అదనంగా తీసుకున్నట్లు ఫిర్యాదు వస్తే



చర్యలు తప్పవన్నారు.దరఖాస్తులు స్వీకరించిన సమయంలో అన్ని దస్తావేజులు,పత్రాలను పరిశీలించి అప్‌లోడ్ చేయాలని సూచించారు. సర్టిఫికెట్లు ఇప్పిస్తానని దళారులు చెప్పే మాటలను నమ్మొద్దని అన్నారు.

## గ్రామంలోని డ్రైనేజీల పు డికలు తీయించిన

# గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్

**పెద్దపల్లి జిల్లా, డి డి 09 వార్త ఫిబ్రవరి 07**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామం గ్రామంలోని పలువాడలలో గతంలో డ్రైనేజీలలో నిల్వ ఉన్నటువంటి మురికి నీరు, చెత్తా,చెదారం పూడికలను సర్పంచ్ ఆధ్వర్యంలో తీపించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు దోమలు, ఇగాల తోగ్రామం లోని ప్రజలు, ప్రత్యేకంగా చిన్న పిల్లలు, అనారోగ్యాల బారిన పడకుండా ఉండేందుకు సర్పంచ్ స్వరూప ప్రత్యేక చొరవ తీసుకొని డ్రైనేజీలలో ఉన్నటువంటి చెత్త, చెదారం, మురుగునీరుని తీసివేయడం జరిగింది. అలాగే డ్రైనేజీలపై ఉన్నటువంటి కట్టె మండెలను ప్రతి ఒక్కరి కూడా తీసివేయాలని లేనిచో కొద్ది రోజుల తర్వాత మేమే వాటిని తీసి పక్కకు వేయడం జరుగుతుందని కావున ఎవరి ఇంటి వద్ద ఉన్నటువంటి కట్టెల మండలను వారు తీసేయాలని లేనిచో ఆ ఇంటికి వారికి నోటీసులు కూడా గ్రామపంచాయతీ నుంచి జారీ చేయడం జరుగుతుందని సర్పంచ్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.కమల, ఉప సర్పంచ్ యాదండ్ల సుమన్, వార్డు సభ్యులు మగ్గిడి చంద్రయ్య, మగ్గిడి రమ్య రమేష్, కొదురుపాక మహేందర్,లంక మందునయ్య,జూల సుమతివిజయ్, వడకపురం స్వప్న తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భూక్యా ఉమాకి స్పోర్ట్స్ కోటాలో పోస్టల్ శాఖలో ఉద్యోగం

**బోనకల్,ఫిబ్రవరి07,(డీడీ9 వార్త):**

అంతర్జాతీయ బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారిని భూక్య ఉమ బోనకల్ గ్రామం బోనకల్ మండలం ఖమ్మం జిల్లా చెందిన క్రీడాకారిణి ఇంతకు ముందు కేంద్ర ప్రభుత్వంలో పోస్టల్ అనగా తపాలా శాఖలో పోస్టు మాన్ గా స్పోర్ట్స్ కోటా నందు ఉద్యోగం సాధించింది,నిన్న వెలువడిన పోస్టల్ ఫలితాలలో మరల అదే శాఖలో పోస్టల్ అసిస్టెంట్ ఉద్యోగం స్పోర్ట్స్ కోటాలో వచ్చింది.తపాలా శాఖలో పోస్టల్ అసిస్టెంట్ జాబ్ వచ్చినందుకు బోనకల్ మండల సీనియర్ క్రీడాకారులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు ఉమాకు అభినందనలు తెలిపారు.పోస్టల్ అసిస్టెంట్ జాబ్ వచ్చినందుకు భూక్య ఉమా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోనే మొట్టమొదట స్టార్ ఆఫ్ ఇండియా గ్రహీతను నేను ఆ సమయంలో రాష్ట్ర కార్యదర్శిగా



నిర్వహిస్తున్న రవీంద్ర గౌడ్ కి ప్రత్యేక అభినందనలు కోచి లింగయ్యను అభినందనలు తెలిపారు,జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ వారికి,రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ సంఘానికి,జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.గ్రామీణ బాల్ బ్యాట్మెంటన్ క్రీడను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సహాయక సహకారాలు చేయాలని కోరుతున్నారు,ముందు ముందు రాబోవు తరం క్రీడాకారులు నష్టపోవద్దని , విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రావాలని ఉమా ఆకాంక్షిస్తున్నారు.





# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికితిసెందుకే సీఎం కప్

- **జిల్లా స్థాయి క్రీడల కోసం పేరును ఆన్ లైన్ రిజిస్టర్ చేసుకోండి**
- **బాల్ బాడ్మింటన్ క్రీడాకారుడు కలాం**

**బోనకల్,ఫిబ్రవరి 07,(డీడీ9 వార్త):**

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని ప్రముఖ బాల్ బాడ్మింటన్ సీనియర్ క్రీడాకారుడు కలాం అన్నారు,ఖమ్మం జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్క క్రీడాకారులు సీఎం కప్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు,బోనకల్ కు చెందిన సీనియర్ క్రీడా కారులు కోరారు.ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికే ఎంపికకు అవకాశం ఉంటుందన్నారు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా సీఎం కప్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని యువత దీనిని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో అత్యున్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం కప్ టోర్నమెంట్ విషయమై తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో ప్రత్యేకంగా వివరించదమైనది కావున ప్రతి ఒక్కరు ఈ సీఎం కప్ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని బోనకల్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు సూచించారు.ఈ టోర్నమెంట్ నిర్వహణ,కార్యాచరణ ప్రభుత్వ ఆదేశం మేరకు నిర్వహించబడతాయన్నారు. సీఎం కప్ నిర్వహిస్తున ప్రతి ఒక్కరూకీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పాలకుర్తి దేవస్థానం నూతన చైర్మన్‌గా రాపాక సత్యనారాయణ నియామకం

**జనగామ జిల్లా పాలకుర్తి ఫిబ్రవరి 7(డిడి 9) వార్త**

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానానికి నూతన చైర్మన్‌గా బమ్మెర గ్రామ వాస్తవ్యులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాపాక సత్యనారాయణను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సంబంధిత ఉత్తర్వులు విడుదలయ్యాయి నూతన చైర్మన్ నియామకంతో దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.





# మంటల్లో స్కూల్ బస్సు దగ్ధం

- **విద్యార్థులకు తృటిలో తప్పిన ముప్పు.**
- **కాలం చెల్లిన బస్సులు, పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న వైనం**

**చిట్యాల ఫిబ్రవరి 7 (డి డి 9 వార్త )**

చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన రైజింగ్ సన్ స్కూల్ బస్సు శనివారం రోజు జూకల్ గ్రామం వద్ద బస్సులో షార్ట్ సర్క్యూట్ జరిగి అంతర్గత మంటలు చెలరేగాయి. విద్యార్థులను వారి గ్రామాలకు తీసుకెళ్తున్న క్రమంలో జూకల్ సమీపంలోకి రాగానే బస్సు ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై విద్యార్థులను కిందకు దింపడంతో త్రుటిలో వారికి ప్రాణాపాయం తప్పింది. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా కాలిపోయింది. ప్రమాదం నుంచి విద్యార్థులు సురక్షితంగా బయటపడటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. .నిబంధనల మేరకు 15 ఏళ్లు దాటిన వాహనాలను కాలం చెల్లినవిగా పరిగణిస్తారు. ఆ లెక్కన చాలావరకు కాలం చెల్లిన స్కూల్ బస్సులు తిరుగుతున్నాయి. వాహనాల కండీషన్, కాలుష్యం, సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పదిహేనేళ్లు దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయాణికుల రవాణా కోసం వినియోగించరాదు. పిల్లల కోసం నడిపే వాహనాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. కానీ ఏళ్లుగా కాలం చెల్లిన బస్సులు తిరుగుతూనే ఉన్నాయి. తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో తక్కువ ధరల్లో పాత బస్సులను కొనుగోలు చేసి వాటిని ఇక్కడ స్కూల్ బస్సులుగా మార్చేస్తున్నారు. వాహనాల జీవితకాలన్ని ప్రామాణికంగా తీసుకొని ఫిట్నెస్ పరీక్షలను నిర్వహించాల్సిన మోటారు వాహన తనిఖీ అధికారులు పట్టించుకోవడం లేదు.



# రేపటి ప్రపంచం 'ఏఐ'దే "

- **నిపుణుల సమక్షంలో ఘనంగా వర్క్‌షాప్**
- **విద్యార్థులు ఏఐ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి**

**చర్ల ఫిబ్రవరి 07 ( డిడి9 వార్త )**

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అత్యాధునిక సాంకేతికతలపై పట్టు సాధించాలని ప్రముఖ సీనియర్ ఏఐ ఇంజనీర్ సురవరం కపిల్ అన్నారు. స్థానిక రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో 8, 9, 10 తరగతుల విద్యార్థుల కోసం 'డిస్కవర్ ది పవర్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్' అనే అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. కపిల్ గారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐ ఇంజనీర్లు గీతా ఛార్మి, నయోనికలు విద్యార్థులకు ఏఐ ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు సృష్టించబోయే అద్భుతాలను, దాని పనితీరును ప్రయోగాత్మకంగా వివరించి విద్యార్థుల్లో ఆసక్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మేడారం హుండీల్లో ఉత్తరాల కలకలం...!!

- **ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి,,**
- **మహ జాతర హుండిలనె హన్మ కొండ టిటిడికళ్యాణ మండ పంలో లెక్కింపు,,,,**
- **హుండిలను ఓపనింగుచేయగా ఎనిమిది రకాల ఉత్తరాలు బయటపడెను,,,**
- **ఎన్నడులేనివిధంగా ఆశ్చర్య కరమైన విషయలు రాశారు,,**
- **100నోట్ పై ఒకరు ఉద్యోగం వచ్చెటట్టుచేయి సమ్మక్క తల్లీ**
- **తెల్లపేపర్లపై ఓయువతి, మరొక దానిపై రెండుకుటుంబాలు కలవాలని దీవించమనె,,,**
- **అధికారులు,, ఆశ్చర్యపోయె,,**




**సిబ్బంది విస్తుపోయే,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9 ఫిబ్రవరి 07**

మేడారం మహజాతర హుండిల్లో భక్తులు ఉత్తరాలు రాసి వేయడం కలకలం రేపింది మునుపెన్నడు లేనివిధంగా హుండీల్లో ఉత్తరాలు వేసిమాసమస్యలను తీర్చమని భక్తులు దేవతలను మధ్యవర్తులుగా చేయడం ఆశ్చర్యం వేస్తుంది, అదికారులను ఆశ్చర్యపరచగా సిబ్బంది మాత్రం విస్తుపోయారి ఈనెల 5 నహుండీలను ప్రారంభించారు మొదటగా ప్రారంభించిన సమ్మక్క హుండిల్లోనె ఈ ఉత్తరాలు బయటపడటం జరిగింది ఆశ్చర్యకరమైన సంఘటన కావడం మూలంగా సంచలనం అయింది ఎనిమిదిరకాల ఉత్తరాలు భక్తులు దేవతలకు తమభాధలను చెప్పుకుంటు ఉత్తరాలపై మనసులొ ఉన్నమాటలను అక్షరాలరూపంలొ తెల్ల కాగితాలపై నిండుజాతరలొ గద్దెలపైకి వెళ్లిహుండీల్లొ వేసిమొక్కులిచ్చారు ఓ కాగితంపై తన ఆవేదనను తెలుపుతు తనకు ఉద్యోగం వచ్చేవిధంగా చేయమని సమ్మక్క దేవతను కోరింది,,మరొక యువకుడు నేను ఒక అమ్మాయిని ప్రమించాను తనంటెనాకు ఇష్టం నన్ను ఇష్టపడేవిధంగా దీవించమని దేవతను కోరెను ఇంకొక యువకుడు 100 నోట్ పై మా రెండుకుటుంబాలు మమ్మల్ని ఇష్టపడటం లేదు వాల్లు ఇష్టపడేవిదంగా నీమహిమలు చూపించి కలపమని కోరెను, ఈవిధంగా దేవతలకు భక్తులు కానుకలు వేసెహుండీలలొ ఈవిధంగా కాగితాలపై ఉత్తరాలు రాసివేయడం వెలుగులోకి రావడంతొ ఉమ్మడివరంగల్ జిల్లాలోనె కాకుండా టివీలలొ ఎలక్ట్రానిక్ మీడియ ప్రసారం చేయడం,,సోషల్ మీడియలొ వైరల్ అయింది రాష్టంలోనె సంచలనమైంది ఇంతకి సమ్మక్క దేవత ఈ ఉత్తరాలు రాసి వేడుకున్న భక్తులకు దీవెనెలు అందించి సమస్యపరిస్కరించుతారా వేచిచూద్దాం ,అంటున్నారు,

# గిరిజన సంస్కృతికి అద్దం పడుతున్న 'భద్రాచలం మ్యూజియం'

- **ఐటీడీఏ పీఓ బి. రాహుల్‌పై ఐకార్ బోర్డు మెంబర్ డాక్టర్ భాస్కర్ నాయక్ ప్రశంసలు**
- **కుటుంబ సమేతంగా మ్యూజియం సందర్శన**

**భద్రాచలం, ఫిబ్రవరి 07 డిడి9 వార్త**

గిరిజనుల అపురూప సంస్కృతి, సాంప్రదాయాలు మరియు వారి విశిష్ట జీవనశైలిని ప్రతిబింబించేలా ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'ట్రైబల్ మ్యూజియం' అద్భుతంగా ఉందని ఐ కార్ (ICAR) మినిస్టర్ ఆఫ్ అగ్రికల్చర్, న్యూఢిల్లీ బోర్డు మెంబర్ డాక్టర్ భాస్కర్ నాయక్ కొనియాడారు. శనివారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచల శ్రీ



సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం, ఐటీడీఏ మ్యూజియంను సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంలో ఏర్పాటు చేసిన గిరిజన కళాఖండాలు, పెయింటింగ్స్ మరియు పురాతన పనిముట్లను ఆయన ఆసక్తిగా తిలకించారు. గిరిజన వారసత్వానికి ప్రాణం పోశారు.. అనంతరం డాక్టర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్‌గా విచ్చేసిన తాను, ఇక్కడి విశేషాలను అడిగి తెలుసుకోగా ఈ మ్యూజియం గురించి తెలిసిందని చెప్పారు. అంతరించిపోతున్న ప్రాచీన గిరిజన ఆచారాలను, కట్టుబాట్లను నేటి తరానికి అర్థమయ్యేలా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వివరణలతో ప్రదర్శించడం అభినందనీయమన్నారు. మ్యూజియం రూపకల్పనలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ చూపిన చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**అబ్బురపరిచిన గిరిజన జీవనశైలి**

"గిరిజనులు వాడిన పురాతన వస్తువులు, వారి స్మారక చిహ్నాలను చూడటం మాకు ఒక గొప్ప అనుభూతిని ఇచ్చింది. వారి జీవన విధానం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. గిరిజన వారసత్వాన్ని పరిరక్షించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం గొప్ప విషయం" అని ఆయన తన మనోభావాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మధిరలో కాంగ్రెస్ రోడ్ షోకు అపూర్వ స్పందన

- **భట్టి విక్రమార్క రాకతో జనసంద్రంగా మారిన మధిర పట్టణం**

**మధిర,ఫిబ్రవరి03,(డీడీ9 వార్త):**

మధిర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్న రోడ్ షోకు పట్టణ ప్రజలు అపూర్వమైన స్పందన అందించారు. ఆయన రాకతో మధిర పట్టణం మొత్తం జనసంద్రంగా మారి పండుగ వాతావరణాన్ని తలపించింది.

రోడ్ షో ప్రారంభమైన క్షణం నుంచే ప్రధాన రహదారులు ప్రజలతో కిటకిటలాడాయి.

ప్రధాన జంక్షన్లు జనజాతరను తలపిస్తూ కాంగ్రెస్ అనుకూల నినాదాలతో మార్మోగాయి. ఎటు చూసినా ఉత్సాహం, భావోద్వేగాలు వెల్లివిరిశాయి. కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రోడ్ షోకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడుతూ మధిర ప్రధాన రహదారులకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. మహిళలు హారతులతో స్వాగతం పలుకగా, ఆడబిడ్డలు కోలాటాలతో ఆనందాన్ని పంచుకున్నారు. డప్పుల మోతలు, జనజేజేలు పట్టణాన్ని మార్మోగించాయి.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రోడ్ షో వెంట ప్రజలు బారులు తీరగా,



కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తామని ప్రజలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.ఈ రోడ్ షోతో మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# సార్వత్రిక విద్యకు దూరంగా బడ్జెట్ కేటాయింపులు టిఎస్ యుటిఎఫ్

**బోనకల్,ఫిబ్రవరి07,(డీడీ9 వార్త):**



కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు సార్వత్రిక విద్యా సాధన లక్ష్యానికి దూరంగా ఉన్నాయని శనివారం పెద్దబీరవల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు,జిల్లా అధ్యక్షులు ఎస్కే. రంజాన్ అన్నారు.గత సంవత్సరం 1,28,650 కోట్లు కెటాయించగా ఈ సంవత్సరం 1,39,289 కోట్లు కేటాయించారు. అంకెల్లో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ మొత్తం బడ్జెట్ దామాషాలో తక్కువగానే ఉంటుంది. పెరిగిన ధరలతో పోలిస్తే మధ్యాహ్నం భోజనం,సమగ్ర శిక్షకు కెటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదు. జాతీయ విద్యా కమీషన్ సిఫారసు చేసిన విధంగా బడ్జెట్లో 10%,జిడిపిలో 6% కేటాయింపుకు అందనంత దూరంలో ప్రస్తుత కేటాయింపులు ఉన్నాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు,సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడానికి వీలుగా బడ్జెట్ కేటాయింపులు పెంచాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

**ఉద్యోగులకు దక్కని ఊరట**

కేంద్ర బడ్జెట్ లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెరుగుతుందని ఆశించిన ఉద్యోగులకు ఊరట లభించలేదు. గత సంవత్సరం తీసుకువచ్చిన ఆదాయపన్ను చట్టం ప్రకారమే పన్ను స్లాబులు ఉంటాయని ప్రకటించటం అన్యాయం. గత 12 సంవత్సరాలుగా ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంచలేదు. సేవింగ్స్ మొత్తాలపై రిబేటును పెంచలేదు. పాత విధానాన్ని కొనసాగిస్తూ, కొత్త విధానాన్ని ప్రోత్సహించడానికే కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపుతోందని టిఎస్ యుటిఎఫ్ నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డిఏ లనువిడుదల చేయాలని, పిఆర్సిని అమలు చేయాలని, త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో నీతి నిజాయితీ కట్టుబడి ఉండే వారికి ఓట్లు వేయాలని ఉపాధ్యాయలోకానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు జరుగుతున్న వివిధ కార్యక్రమాలు విజయవంతానికై ఉపాధ్యాయులు కృషి చేయాలని, అధికారులు ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేస్తూ స్నేహపూరిత వాతావరణం లో కార్యక్రమ విజయవంతానికి కలిసి కట్టుగా ముందుకు సాగేందుకు సహకారం అందించాలని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ,బోనకల్ మండల అధ్యక్షులు చిన రంగారావు,మండల కోశాధికారి పి .నరసింహారావు,సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్రసింహ,ఎన్ వెంకటేశ్వర్లు కె.సురేష్ , విద్యాసాగర్,కొణిజర్ల మండల నాయకులు మాదాల ప్రసాద్,ఆలస్యం పుల్లారావు,వీరస్వామి,వైరా మండల నాయకులు సుధాకర్,రామకృష్ణ చింతకాని మండల నాయకులు యు.నాగేశ్వ రావుతదితరులు పాల్గొన్నారు.

# విదేశీయుల రాకతో భద్రాచలం గిరిజన మ్యూజియంపై ఫోకస్

- **విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా గిరిజన మ్యూజియం ముస్తాబు**
- **త్వరలో అన్ని హంగులతో సిద్ధం – ఐటీడీఏ పీఓ బి. రాహుల్**



**భద్రాచలం, ఫిబ్రవరి 07 (డిడి9 వార్త)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనార్థం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ వంటి విదేశాల నుంచి కూడా పర్యాటకులు భారీగా వస్తున్న నేపథ్యంలో, వారికి కనువిందు కలిగించేలా భద్రాచలం గిరిజన మ్యూజియంను అన్ని హంగులతో ముస్తాబు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.

శనివారం సాయంత్రం ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి గిరిజన మ్యూజియంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియం అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మ్యూజియం ప్రాంగణంలోని బోటింగ్ పాయింట్, సెల్ఫీ పాయింట్, పెయింటింగ్ చిత్రాలు, మినీ థియేటర్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాలను పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, మ్యూజియం స్వాగత ద్వారం నుంచి మ్యూజియం వరకు ఉన్న పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, బోటింగ్ పాయింట్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని సూచించారు. మ్యూజియంలో అమర్చిన గిరిజన సాంస్కృతిక, సాంప్రదాయ పనిముట్లను మరింత మెరుగుపరచడంతో పాటు, అవసరమైతే కొత్తవి సేకరించాలని తెలిపారు. అన్ని గదుల్లో లైటింగ్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విదేశీ సందర్శకులకు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై పూర్తి అవగాహన కల్పించేలా ప్రత్యేకంగా వివరించాలని, గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించేందుకు ఆసక్తి చూపే సందర్శకులకు మహిళా సిబ్బంది సహకారం అందించాలని సూచించారు. సందర్శకులు మ్యూజియం తిలకించేందుకు వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఈ హరీష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుతో విజయం ఖాయం...

- **16 వ వార్డులో ఉధృత ప్రచారం.**
- **పాల్గొన్నజాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ముంచర్ల నాగేశ్వరరావు.**
- **ములుగు నియోజకవర్గ నాయకురాలు బడే నాగజ్యోతి.**

**ఫిబ్రవరి 07 డిడి 9 వార్త ములుగు/వెంకటాపురం.**

ములుగు పట్టణ జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో 16వ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసిన పైడిమల్ల భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జాతీయ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు, వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బట్ట నాగేందర్, ములుగు నియోజకవర్గ నాయకురాలు బడే నాగజ్యోతి తో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అందరికీ అందుబాటులో స్థానికంగా ఉండే భాస్కర్ ను కారు గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించడం ద్వారా 16 వార్డుని అభివృద్ధి పథంలో నడిపించవచ్చని వారు ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు.





# గిరి మాల్ట్ భూమి ఆక్రమణపై రెవెన్యూ సర్వే

- **ఐటీడీఏ పీవో ఆదేశాలతో జిసిసి గిరి బజార్ పరిధిలో చర్యలు**

**భద్రాచలం, ఫిబ్రవరి 07 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలో త్వరలో ప్రారంభించబోయే గిరి మాల్ట్ నిర్మాణానికి కేటాయించిన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన నేపథ్యంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించినట్లు డీఎన్ జిసిసి సమ్మయ్య తెలిపారు. గిరి బజార్ పక్కన ఉన్న 121/15 సర్వే నంబర్‌కు చెందిన ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకున్నారనే సమాచారంతో ఐటీడీఏ పీవో ఆదేశాలు మరియు భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు సూచనల మేరకు శనివారం నాడు రెవెన్యూ శాఖ సర్వేయర్లు జిసిసి అధికారుల సమక్షంలో సర్వే చేపట్టినట్లు ఆయన వివరించారు. రెవెన్యూ శాఖకు చెందిన సర్వేయర్లు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించగా, దీనికి సంబంధించిన సమగ్ర నివేదికను సోమవారం నాటికి ఐటీడీఏ అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. సర్వే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో ఆర్ఐ రాజేంద్రప్రసాద్, సర్వేయర్ సంజీవరావు, వీఆర్వో భాను ప్రకాష్, జిసిసి మేనేజర్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్యకు రూ. 19 లక్షల భారీ విరాళం

- **- ముత్యాల తలంబ్రాల కోసం**
- **విశాఖ దాత జి. పుష్పారావు ఉదారత**

**భద్రాచలం, ఫిబ్రవరి 7 ( డిడి9 వార్త )**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్య క్షేత్రంలో త్వరలో జరగనున్న శ్రీరామనవమి తిరుకల్యాణ మహోత్సవానికి విశాఖపట్నంకు చెందిన భక్తుడు జి. పుష్పారావు భారీ విరాళాన్ని అందజేశారు. స్వామి వారి ముత్యాల తలంబ్రాల కోసం, ముత్యాల కొనుగోలు నిమిత్తం తన వంతు విరాళంగా రూ. 19 లక్షలను దేవస్థానం ఖాతాకు బదిలీ చేశారు.

శనివారం సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్న పుష్పారావు దంపతులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో దామోదర్ రావు దాతలను శాలువాతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ప్రతి ఏటా అత్యంత వైభవంగా జరిగే రామయ్య కల్యాణోత్సవానికి ఇలాంటి భారీ విరాళం అందడం పట్ల ఆలయ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిదే



**జనగామ ఫిబ్రవరి 7 (డిడి 9 వార్త) బ్యూరో**

స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపాలిటీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాల క్రితం ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజలకు నేరుగా మేలు చేసే పథకాలను అమలు చేస్తోందన్నారు. పేదవాడికి భరోసా కల్పించే విధంగా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి పథకాలు అమలులో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామని తెలిపారు.

గత పది సంవత్సరాల్లో పేదవాడికి ఇల్లు కట్టుకునే కల కలగానే మిగిలిందని, మభ్యపెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇంటి విస్తీర్ణాన్ని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తూ గృహ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షా యాభైవేల ఇళ్లు పూర్తయ్యాయని, మరో మూడు లక్షల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఏప్రిల్ నెలలో తప్పని సరిగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందిస్తామని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వచ్చే కోటాతో పాటు అదనంగా ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి మరో 50కోట్లు చేసే విధంగా ముఖ్యమంత్రి గారికి నా తరఫున సిఫార్సు చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వానికే మద్దతు ఇచ్చి, సంక్షేమ పాలనను కొనసాగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

*వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ జన ప్రబంజానాన్ని చూస్తేనే తెలుస్తుంది వార్ వన్ సైడ్ అయ్యిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకుల హయాంలో స్టేషన్ ఘనపూర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, హామీలకే పరిమితమైన పాలన కొనసాగిందని విమర్శించారు. కడియం శ్రీహరి శ్రమ ఫలితంగానే స్టేషన్ ఘనపూర్ కు మున్సిపాలిటీ హోదా లభించిందని గుర్తు చేశారు. గతంలో మున్సిపాలిటీ చేస్తామని మాటలకే పరిమితమైన నేతలే ఇప్పుడు ఓటు అడగడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. కేవలం రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి దాదాపు రూ.1400 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. సెప్టెంబరులోనే రూ.50 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులు సక్రమంగా వినియోగించాలంటే స్వచ్ఛమైన పాలన ఇచ్చే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత పాలనలో అవినీతి కారణంగా డ్రైనేజీలు, రోడ్లు, మౌలిక వసతులు అస్తవ్యస్తమయ్యాయని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే వాటిని సరిదిద్దుతోందన్నారు. మున్సిపాలిటీ హోదా తీసుకువచ్చింది కాంగ్రెస్ అయితే, దాన్ని అభివృద్ధి చేసే బాధ్యత కూడా కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు.

ప్రత్యర్థి పార్టీలకు ఓటేస్తే అభివృద్ధి నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు మద్దతిస్తే మరో రూ.50 కోట్ల నిధులు కూడా తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదని, అభివృద్ధికి ఆయుధమని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి 500 ఇళ్లు మంజూరు చేస్తామని, ప్రతి వార్డుకు 25 ఇళ్ల చొప్పున కేటాయిస్తామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మరిన్ని ఇళ్లు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని చెప్పారు.

ఇప్పటికే ఎంపీగా తాను స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీకి రూ.3.5 కోట్ల నిధులు మంజూరు చేశానని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఇన్‌చార్జి మంత్రి కలిసి స్టేషన్ ఘనపూర్ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మున్సిపల్ చైర్మన్ కూడా కాంగ్రెస్ వాడేనని, స్టేషన్‌గనపూర్ ను కాంగ్రెస్ అడ్డాగా మారుస్తామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ గారికే దక్కుతుందని తెలిపారు. మున్సిపాలిటీ గా మారిన ఘనపూర్ లో చాలా సమస్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళగానే 50కోట్ల నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. ఇప్పటికే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. ఏ వార్డుకు వెళ్లినా, ఏ కాలనీకి వెళ్లినా సరైన సిసి రోడ్లు లేవు, డ్రైనేజిలు లేవు, వరద కాలువలు లేవని తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలు అన్ని పరిష్కారం అయి అభివృద్ధిలో మాడల్ మున్సిపాలిటీ గా నిలవాలి అంటే కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం కావాలని తెలిపారు. అందుకు మనం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 18కి 18వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి చిల్లర పనులు, చిలిపి చేష్టలతో నియోజకవర్గానికి చెడ్డ పేరు తెచ్చాడని, పనులు, పదవులు, పథకాలు అమ్ముకొని అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. అధికారంలో ఉన్ననాడే ఏమి చేయని వాడు, ఇప్పుడు ఎం చేస్తాడు, ఎలా చేస్తాడో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. వాళ్ళ మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే మనమే తీవ్రంగా నష్టపోతామని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలి అంటే ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని కావున చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చెర్మన్ మారుజోడు రాంబాబు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ 18వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మధిరంటే నాకు ప్రాణం

- మధిర అభివృద్దే నా ధ్యేయం
- మీ అందరి ఆశీస్సులతో నన్ను గెలిపించినందుకు మధిర కీర్తిని రాష్ట్రవ్యాప్తంగా ఇమడింపజేశాను



**మధిర,ఫిబ్రవరి07,(డీడీ9 వార్త):**
మున్సిపల్ ఎన్నికల సమీపిస్తున్న వేళ మధిర లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారంలో భాగంగారోడ్ షో నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నాకు మధిర పట్టణాన్ని 50 సంవత్సరాలు పాటు గుర్తుపెట్టుకునే విధంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయి అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు,

మధిర అభివృద్ధిని చూసి మధిరలో పుట్టటం నా అదృష్టం అనుకునే విధంగా అభివృద్ధి చేస్తానని అన్నారు,మధిరలో మంచి పరిపాలన అందించే కౌన్సిలర్లు ఎన్నుకుందామని పిలుపునిచ్చారు.

మధిర లో విద్యా ఉపాధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు,మధిర భవిష్యత్తులో నగరంగా ఎదిగేందుకు మధిర నిర్మాణం జరుగుతుందన్నారు,మధిరలో డ్రైనేజీ వ్యవస్థ లేకుండా అండర్ డ్రైనేజీ నిర్మాణం,మధిర ప్రజల ఆహ్లాదం కోసం మధిర చెరువు కట్టను ట్యాంకు బండ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు,అంబేద్కర్ సెంటర్ నుండి మడుపల్లి వరకు రహదారిని విస్తరించి వైరా నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తా మన్నారు,మధిర పట్టణానికి వరద నీరు రాకుండా రాయపట్నం బ్రిడ్జి నుండి రైల్వే బ్రిడ్జి వరకు రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపడుతూన్నమన్నారు,మధిర పట్టణం విస్తరించేందుకు మధిర చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్న

ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో హైదారాబాద్ తరహాలో మధిర అభివృద్ధి చెందుతుందన్నారు.

# రైతులకు మొదలైన సాగర్ నీటి కష్టాలు

- రెండు రోజులు అవుతున్న క్రిందకు రాని నీరు
- ఎండిపోతున్న కంకి దశలో ఉన్న మొక్కజొన్న
- నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని ముదిరించేందుకు రైతులు

**బోనకల్,ఫిబ్రవరి07,(డీడీ9 వార్త):**
ఎన్నో ఆశలతో మొక్కజొన్న సాగు చేసిన రైతులు నీటి ఎద్దడితో పరేషాన్ అవుతున్నారు.బీబీసీ కాల్వలకు నీటి విడుదల సాఫీగా జరుగుతుందని బావించి మండల పరిదిలో వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. ఆళ్లపాడు, కలకోట, పొలంపల్లి మైనర్ల కింద పంటలు వేసిన రైతులు నీటి తడులు సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆళ్లపాడు, కలకోట మైనర్ల పరిధిలో చివర భూములకు నీరు అందడం లేదు. బీబీసీకి 800 క్యూసెక్కులకు పైగా నీటి విడుదల జరిపితేనే చివర భూములకు నీరు అందుతుంది. నేటిపారుదల శాఖ అధికారులు నీటిని సక్రమంగా పంపిణీ చేయకుండా ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు, వారబందీ విధానంతో పాటు తక్కువ క్యూసెక్కుల నీటి విడుదల వలన ఎగువ ప్రాంతంలో సాగు భూములకు మాత్రమే నీరందిి దిగువన ఉన్న భూములకు నీళ్లు అందడం లేదని మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్,స్థానిక అన్నదాతలు వాపోతున్నారు.రెండు రోజుల నుంకెనాల్ కు నీళ్లు వస్తున్న శనివారం వరకు మైనర్ల చివర భూములకు నీరు రావడం లేదని తద్వారా



మొక్కజొన్న ఎండిపోతున్నాయన్నారు. నీటి సరఫరా బంద్ కావడంతో తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని విధిలేని పరిస్థితుల్లో నేటిపారుదల శాఖ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగేందుకు రైతులు సిద్ధమవుతున్నామని ఉపేందర్ తెలిపారు.ప్రస్తుతం పంట కంకి దశలో ఉండటంతో నీటి తడులు తప్పనిసరి.కాని వారబందీతో పాటు నీటి సరఫరా తక్కువగా వస్తుండటంతో మొక్కజొన్న పైరు ఎండిపోతుంది. ఎండుతున్న పంటలను కాపాడుకునే పరిస్థితి లేక నిరాశా,నిస్పృహలతో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

# ప్రభుత్వ గ్రౌండ్‌లో 'జబర్దస్త్' వ్యాపారమా?

- టికెట్ల పేరిట వసూళ్లు.. శాంతిభద్రతల సమస్య తలెత్తే ఛాన్స్
- వెంటనే అనుమతులు రద్దు చేయాలి: పట్టణ ప్రముఖులు ఎస్.కె. అజీమ్ డిమాండ్

**భద్రాచలం, ఫిబ్రవరి 07 డిడి9 వార్త:**
భద్రాచలం పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని సాంస్కృతిక వ్యాపారాలకు వేదికగా మార్చడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 12న నిర్వహించ తలపెట్టిన 'జబర్దస్త్' నటుల ప్రోగ్రాంపై పట్టణ ప్రముఖులు ఎస్.కె. అజీమ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ స్థలంలో టికెట్లు పెట్టి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

అల్లర్లు చెలరేగే అవకాశం..

ఈ కార్యక్రమానికి సంబంధించి ఒక్కో వ్యక్తికి రూ. 300 టికెట్ ధర నిర్ణయించారని, స్పాన్సర్ల పేరిట భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని అజీమ్ ఆరోపించారు. పట్టణంలోని పేద ప్రజలు, యువత డబ్బులు పెట్టి చూడలేని పక్షంలో గొడవలకు దిగే అవకాశం ఉందని, తద్వారా పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

"వ్యాపార దృక్పథంతో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలను ప్రైవేటు స్థలాల్లో లేదా ఫంక్షన్ హాళ్లలో నిర్వహించుకోవాలి తప్ప, పవిత్రమైన విద్యాసంస్థల మైదానాలను వాడుకోకూడదు ." అని ఎస్.కె. అజీమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు

**ఆధ్యాత్మికతకు భంగం కలగనివ్వద్దు..**

దక్షిణ కాశీగా పేరుగాంచిన భద్రాచలం వంటి పుణ్యక్షేత్రంలో ప్రజలను సన్మార్గంలో నడిపే కార్యక్రమాలు చేపట్టాలే తప్ప, యువతను పెడదారి పట్టించేలా, కుటుంబ సమేతంగా చూడలేని ప్రదర్శనలను ప్రోత్సహించవద్దని ఆయన హితవు పలికారు. ఇటీవల పోలీసులు కఠిన చర్యలతో పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొంటున్న తరుణంలో, ఇలాంటి షోల వల్ల అల్లర్లు చెలరేగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ ప్రోగ్రాంకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు



# ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కొత్తగూడెం డివిజన్‌లో అవినీతి ఆరోపణలు

- జామయిల్ తోటల హార్వెస్టింగ్ పనుల్లో లంచం డిమాండ్ చేసిన ఘటన?
- ఒక్కో టన్నుకు రూ.90 చొప్పన రూ.28.80 లక్షల డిమాండ్ చేసిన అధికారులు?
- రెడ్ హ్యాండెడ్ గా లంచం తీసుకుంటూ ప్లాంట్ మేనేజర్ రాజేందర్ అరెస్ట్
- ఎసిబి అదుపులో సహకరించిన గోపాలకృష్ణ కూడా
- కేసులో ప్రధాన నిందితురాలగా డివిజనల్ మేనేజర్ తాటి శ్రీ శ్రావణి
- పరారీలో ఉన్న మేనేజర్ ని విశాఖలో పట్టుకున్న ఎసిబి
- ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందన్న ఏసీబీ అధికారులు

**కొత్తగూడెం,ఫిబ్రవరి 7,(డిడి9 వార్త)**
కొత్తగూడెం డివిజన్‌కు చెందిన ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పరిధిలోని జామయిల్ తోటల హార్వెస్టింగ్ పనులకు సంబంధించి భారీ లంచం డిమాండ్ చేసిన కేసులో అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు కీలక వ్యక్తులను అరెస్ట్ చేశారు.

ఫిర్యాదుదారునికి లభించిన టెండర్ ప్రకారం యూనిట్ నెంబర్ 8 నుండి 15 వరకు మొత్తం 32,000 టన్నుల యూకలిప్టస్ చెట్ల నరికివేత పనులకు గాను ఒక్కో టన్నుకు రూ.90 చొప్పున మొత్తం రూ.28,80,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు నమోదయ్యాయి.

ఈ క్రమంలో పెనుగడప గ్రామ శివారులోని 9వ యూనిట్‌కు సంబంధించిన 3,900 టన్నుల యూకలిప్టస్ చెట్ల నరికివేత పనుల భవిష్యత్ బిల్లుల ఆమోదం కోసం టన్నుకు రూ.90 చొప్పున మొత్తం రూ.3,51,000 లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న సమయంలో ప్లాంట్ మేనేజర్ రాజేందర్‌తో పాటు అతనికి సహకరించిన గోపాలకృష్ణ (సీతయ్యగూడెం నివాసి)లను ACB అధికారులు జనవరి 3 న రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు.

ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డివిజనల్ మేనేజర్ తాటి శ్రీ శ్రావణి అప్పటి నుంచి పరారీలో ఉండగా, పక్కా సమాచారం తో విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ పరిసరాల్లో ఉన్నట్టు గుర్తించిన ఎసిబి అధికారులు ఆమెను పట్టుకొని శనివారం అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని ఎసిబి అధికారులు తెలిపారు.

